ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

ఎన్నికలు శాంతియుత వాతావరణంలో సజావుగా జరగాలని, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. కపిలేశ్వరపురం మండలంలోని మాచర, మాచర మట్టలు, కోరుమిల్లి, చిన్న కోరిమిల్లి గ్రామాల్లో శుక్రవారం మండపేట రూరల్ సిఐ శ్రీధర్, అంగర ఎస్ఐ అందే పరదేశి ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గ్రామాల్లోని మెయిన్ రోడ్డుల్లో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్), స్థానిక పోలీసులతో కలిసి కవాతు నిర్వహించారు.

కోరుమిల్లిలో పోలీస్ కవాతు

కూటమిలో కుమ్ములాటలు

- పవన్ పోటీపై భగ్గుమంటున్న పిఠాపురం టిడిపి శ్రేణులు
- కొవ్వూరులో జవహర్ వర్గం ప్రత్యేక కుంపటి
- ఇండిపెండెంట్‌గా బరిలో నిలిచే యోచనలో నేతలు?
- జగ్గంపేటలో జ్యోతులకు పోటీగా జనసేన ఇన్‌ఛార్జ్
- కాకినాడ రూరల్ టిడిపిలోనూ అసంతృప్తి సెగలు

పవన్‌ను సీటు కేటాయించడానికి నిరసనగా పిఠాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు, వర్మ అభిమానులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఎన్నికల వేళ విపక్ష కూటమిలో కుమ్ములాటలు తారస్థాయికి చేరుతున్నాయి. పొత్తు ధర్మాన్ని పాటించేలా ముందుకు వెళుతున్నామని టిడిపి, జనసేన అధినేతలు చెప్పుకుంటున్నా క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి ఎక్కడా కానరావట్లేదు. ఆయా పార్టీల నేతలు, కార్యకర్తల మధ్య విబేధాలు భగ్గుమంటున్నాయి. టికెట్ ఆశించి భంగపడిన నేతలంతా అధిష్టానం నిర్ణయాన్ని బహిరంగంగానే వ్యతిరేకిస్తున్నారు. తమ బలం ఏమిటన్నది వచ్చే ఎన్నికల్లో తప్పకుండా నిరూపిస్తామంటూ పొత్తు ధర్మాన్ని పక్కనపెట్టి పోటీకి సై అంటున్నారు. ఆ పార్టీల అధిష్టానాలకు ఈ వ్యవహారం పెద్ద తలనొప్పిగా మారింది. వచ్చే ఎన్నికల్లో ఎటువంటి ప్రభావం పడుతుందో అనే ఆందోళన వారిలో మొదలైంది.

పిఠాపురం నుంచి తాను పోటీలో ఉంటున్నానని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ప్రకటించడంతో ఇక్కడ టికెట్ ఆశించి నిరాశ చెందిన టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ఆ పార్టీ అధికార ప్రతినిధి ఎస్‌విఎస్ఎన్.వర్మ గ్రూపు తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అధిష్టానం తీరుకు నిరసనగా టిడిపి కార్యాలయం వద్ద ఆ పార్టీ జెండాలను వర్మ కేడర్ తగులబెట్టి నిరసన తెలిపింది. చంద్రబాబు, లోకేష్‌తో సహా పవన్‌కళ్యాణ్‌పై వారు విరుచుకుపడ్డారు. రెండు దశాబ్దాలుగా కుటుంబాన్ని, వ్యాపారాలను పక్కన బెట్టి పార్టీని ముందుకు తీసుకెళ్తున్న వర్మకు కాకుండా పవన్‌కళ్యాణ్‌కు టికెట్ కేటాయించడంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కార్యకర్తల అభీయిష్టం మేరకు తాను భవిష్యత్తు కార్యాచరణను తెలియజేస్తానని వర్మ ప్రకటించారు. శుక్రవారం తన ముఖ్య అనుచరులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఏదేమైనా బరిలో నిలుచునే తీరాలంటూ అనుచరులు వర్మపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఈ నేపథ్యంలోనే లోకల్, నాన్ లోకల్ అంటూ ప్రచారం మొదలుపెట్టారు. 'పిలిస్తే పలికేవాడు స్థానికుడికే నా ఓటు' అంటూ ఎటువంటి రాజకీయ రంగులు లేకుండా నియోజకవర్గం అంతా భారీ స్థాయిలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. నాన్ లోకల్ అంటూ పరోక్షంగా పవన్ కళ్యాణ్‌ను ఉద్దేశించే ఇవి వెలిసినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. దీనిపై సోషల్ మీడియాలో జనసైనికులు కూడా పోస్టింగులు పెడుతున్నారు. ఇదిలా ఉండగా టిడిపి అధినేత చంద్రబాబు నుంచి పిలుపు రావడంతో అనుచరుల నిర్ణయాన్ని అధినేత ముందు వర్మ పెట్టనున్నారు. తాజా పరిణామాలను పరిశీలిస్తే వర్మ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

మరోవైపు కొవ్వూరు నియోజకవర్గ టిక్కెట్‌ను ఆశిస్తున్న మాజీ మంత్రి జవహర్‌కు చుక్కెదురైంది. దీంతో ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఆయన అనుచరులు టిడిపి ఫ్లెక్సీలను చించేసి నిరసన తెలిపారు. శుక్రవారం అనుచరులతో సమావేశమై ఏదేమైనా తాను ఎన్నికల బరిలో ఉంటానని తెగేసి చెప్పారు. ఎన్నికల నాటికి బిఫామ్ తనకే వస్తుందనే దీమాను వ్యక్తం చేశారు. జగ్గంపేట నియోజకవర్గంలోనూ కూటమిలో కుమ్ములాటలు తప్పడం లేదు. పొత్తులో భాగంగా టిడిపి నేత జ్యోతుల నెహ్రూకి టికెట్‌కు దక్కడంతో అక్కడ జనసేన ఇన్చార్జి పాటంశెట్టి సూర్యచంద్ర అసంతృప్తికి లోనయ్యారు. నాలుగు రోజుల పాటు నిరాహార దీక్ష సైతం చేశారు. చివరికి అధిష్టానం కూడా స్పందించకపోవడంతో తాను స్వతంత్రంగా అయినా పోటీ చేస్తానని ప్రకటించారు.. దానిలో భాగంగానే 15 రోజులుగా నియోజకవర్గంలో ఆయన పర్యటనలను విస్తృతం చేశారు. ఇంత జరుగుతున్నా నేటి వరకూ నెహ్రూ సూర్యచంద్రని కలిసి మద్దతు కోరకపోవడంతో ఇక్కడ పోటీ తప్పదనేది స్పష్టం అవుతుది. సూర్యచంద్ర బరిలో ఉంటే జనసేన ఓట్లు టిడిపికి బదిలీ అయ్యే అవకాశం కనిపించడం లేదు.

కాకినాడ రూరల్ సీటుని జనసేన నేత పంతం నానాజీకి కేటాయించారు. ఈ సీటును మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి ఆమె భర్త సత్యనారాయణమూర్తి ఆశిస్తున్నారు. బిసి సామాజిక వర్గ ఓటర్లు అత్యధిక సంఖ్యలో ఉండడంతో తమకే టిక్కెట్ వస్తుందనే ఆశతో ఉండగా అధిష్టానం షాక్ ఇచ్చింది. మొదట్లో వ్యతిరేకత చూపించినా తరువాత జనసేకు మద్దతు ఇస్తామని వారు ప్రకటించారు. అయినప్పటికీ రానున్న కాలంలో ఎటువంటి విబేధాలు బయటపడతాయోనే చర్చ జరుగుతుంది. మరోవైపు చంద్రబాబు తనకు అన్యాయం చేశారంటూ రూరల్ నియోజకవర్గానికి చెందిన టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్‌బాబా ఆవేదన వ్యక్తం చేశారు. తనకు చరిష్మా లేదని చంద్రబాబు చెప్పడం బాదేసిందన్నారు. ఈ నేపథ్యంలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా తాను బరిలో ఉంటానని ప్రకటించారు.

తునిలో యనమల దివ్యను ప్రకటించినప్పటికీ ఆమె చిన్నాన్న, టిడిపి సీనియర్ నేత కృష్ణుడు, అతను వర్గాన్ని పట్టించుకోకుండానే దివ్య ప్రచారం చేసుకుంటున్నారు. దీంతో గుర్రుగా ఉన్న కృష్ణుడు వర్గం టిడిపి కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో వైసిపిలో చేరతారంటూ ప్రచారం జరిగింది.అయితే పార్టీ మారే ప్రసక్తి లేదంటూ కృష్ణుడు విలేకరుల సమావేశంలో తాజాగా ఖండించారు. ప్రత్తిపాడులో వరపుల సత్యప్రభకు రెండో జాబితాలో టిక్కెట్టును కన్ఫర్మ్ చేశారు. అయితే ఈ నియోజకవర్గంలో బీసీలు అధిక సంఖ్యలో ఉండటంతో బీసీ సామాజిక వర్గానికి టికెట్ కేటాయించాలంటూ టిడిపి నాయకుడు పైలబోసు కొంతకాలంగా విజ్ఞప్తి చేస్తున్నారు. అధిష్టానానికి కూడా ఫిర్యాదులు చేశారు. దీంతో సత్య ప్రభ సొంత పార్టీలోనే వర్గ పోరును ఎదుర్కొంటుంది.

దళిత గ్రామాల అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

దళిత గ్రామాల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తెలిపారు. ఉప్పలగుప్తం పంచాయతీ కామరాజుపేటకు వెళ్లే ప్రధాన రహదారి అభివృద్ధికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. తొలుత గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి మంత్రి విశ్వరూప్ పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. బిటి రోడ్లు రూ.88 లక్షల వ్యయంతో నిర్మించనున్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, స్థానిక సర్పంచ్, సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, ఉప సర్పంచ్ మోకా శ్రీను, మునిపల్లి సర్పంచ్ యర్రంశెట్టి రామచంద్రరావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చీకట్ల కిషోర్, వైసిపి బిసి సెల్ మండల అధ్యక్షుడు యనమదల పల్లంరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆడబాల మాధవ తదితరులు పాల్గొన్నారు.

బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి విశ్వరూప్

తాతపూడిలో అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

తాతపూడి గ్రామంలో శుక్రవారం పలు అభివృద్ధి పనులను ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.25 లక్షలతో నిర్మించిన సచివాలయం భవనాన్ని, రూ.23.10 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, రూ.20.80 లక్షలతో నిర్మించిన హెల్త్ క్లినిక్ భవనాన్ని, మండల పరిషత్, జిపి ఫండ్ నిధులు రూ.25 లక్షలతో నిర్మించిన కాలిబాట వంతెనను జిజిఎంపి ఫండ్స్ రూ.8.70 లక్షలతో నిర్మించిన 2 సిసి రోడ్లను ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గూటం శ్రావణి, జెడ్‌పిటిసి సభ్యుడు పుట్ట పూడి వీర వెంకట సూర్యనారాయణ, ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, దుర్గారావు, ఎంపిటిసి సభ్యురాలు జిత్తుక అనంతలక్ష్మి, గ్రామ వైసిపి అధ్యక్షుడు గూటం సత్యనారాయణ, ఎంపిడిఒ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమం లో మాట్లాడుతున్న ఎంఎల్‌సి తోట

టిడిపి ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-కొత్తపేట

మోడేకుర్రు గ్రామ శివారు రాకుర్తివారిపాలెంలో శుక్రవారం జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఆయన ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొత్తపేట మండల, మోడేకుర్రు గ్రామ, శివారు గ్రామాల టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న సత్యానందరావు

భీమేశ్వరుని దర్శించుకున్న టిడిపి అభ్యర్థి సుభాష్

ప్రజాశక్తి-రామచంద్రపురం

టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థిగా ప్రకటించిన వాసంశెట్టి సుభాష్ శుక్రవారం ద్రాక్షారామ భీమేశ్వర స్వామి, మాణిక్యాంబ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు వేద పండితులు ఆశీర్వచనాలు తీసుకున్నారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా తనకు సీటు కేటాయించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు అనంతరం ద్రాక్షారామం నుంచి గొల్లపాలెం ధనమ్మ తల్లి ఆలయానికి వెళ్లి ఆయన పూజలు నిర్వహించారు. ఆయన వెంట అభిమానులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే విజయం

ప్రజాశక్తి-మండపేట

సమిష్టి కృషితోనే విజయం సాధ్యమని వైసిపి నాయకులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వేగుళ్ల పట్టాభిరామయ్యచౌదరి అన్నారు. 10, 11 వార్డుల్లో మేము సిద్ధం మా బూత్ సిద్ధం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు ఇన్ చార్జిలు కొప్పిరెడ్డి పద్మావతి, కనికెళ్ళ పల్లవిల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పట్టాభి మాట్లాడుతూ రెండు వార్డుల్లోని బూత్ ఏజెంట్లు, గృహ సారథులు, సచివాలయం కన్వీనర్లకు ఎన్నికల నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో వైసిపి టౌన్ ప్రెసిడెంట్ ముమ్మిడివరపు బాపురాజు, జెసిఎస్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు, నిమ్మలపూడి రామన్న చౌదరి, కోళ్ల అయ్యప్ప, సాధనాల శివభగవాన్, వార్డు పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికలకు అంతా సిద్ధం కావాలి: ఆర్‌డిఒ

బిఎల్‌ఒలతో సమీక్ష

ప్రజాశక్తి-ఆలమూరు

ఎన్నికల నియమావళికి సంబంధించి ప్రతి ఒక్కరు అన్ని విధాలుగా సిద్ధం కావాలని ఆర్‌డిఒ జివివి.సత్యనారాయణ బిఎల్‌ఒలకు ఆదేశించారు. మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం మండల పరిధి అన్ని గ్రామాల బిఎల్‌ఒలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా ఓటరు జాబితా వెరిఫికేషన్ వాటిలో తప్పు, ఒప్పులపైన బిఎల్‌ఒలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు పునరావతం కాకూడదని త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఎప్పుడైనా ఎన్నికల నోటిఫికేషన్ రావచ్చని అందరూ సమాయత్తం కావాలని ఆయన అన్నారు. ఇప్పటికే ఎలక్షన్ కమిషన్ అధిక సమయం ఇచ్చిందన్నారు. ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికలకు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. పోలింగ్ బూత్ కి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోలేని వద్దులకు, వికలాంగులకు మొబైల్ టీంల ద్వారా ప్రత్యేక పోలింగ్ బూత్ ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. అటువంటి వారు ఎవరైనా ఉంటే ముందుగా బిఎల్‌ఒలకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే నూతనంగా అర్హులైన ఓటర్లు ఉంటే వేగంగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అలాగే వారికి ఇవిఎంలపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డివిఎన్ అనిల్ కుమార్, ఎంపిడిఒ ఎ.మేరీ రోజ్, ఇఒపిఆర్‌డి రాజ్ కుమార్, డిటి కె.విజయ రేఖ, ఆర్ఐ జానకి రాఘవ, మండల సర్వేయర్ సందీప్ కుమార్, బిఎల్‌ఒలు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ సత్యనారాయణ

గురుకుల పాఠశాల్లో అభినందన సభ

ప్రజాశక్తి-ముమ్మిడివరం

మండలంలోని రానేల్లంకలో అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల్లో శుక్రవారం పేరెంట్స్ కమిటి ఛైర్మన్ వడ్డీ శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన సైన్స్ ఎక్స్ పో లో ప్రతిభ చూపిన విద్యార్థినుల అభినందన సభ జరిగింది.ఈ సభకు ప్రిన్సిపల్ గంగాభవాని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రశంసా పత్రాలు పొందిన కె డి ఎల్ ప్రియ(9వ తరగతి), బి లాస్య అన్విత(6వ తరగతి), ఎం స్నిగ్ధ రిషిత(6వ తరగతి) విద్యార్థులకు మెడల్స్ వేసి అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల జరిగిన సైన్స్ ఎక్స్ పో లో పాఠశాలకు చెందిన 50 మంది విద్యార్థినిలు వివిధ ప్రాజెక్టులను ప్రదర్శించారన్నారు. ఈ సందర్భంగా సైన్స్ ఎక్స్ పోలో ఉత్తమ ప్రాజెక్ట్‌లను ప్రదర్శించి పాఠశాలకు గుర్తింపు తీసుకురావడం హర్షణీయం అన్నారు. వీరికి శిక్షణ నిచ్చిన సైన్స్ ఉపాధ్యాయులు శివ ప్రవీణ (వైస్ ప్రిన్సిపల్), సునీత కుమారి, కెపిఎంఎల్ లత, పద్మారాణి ఉమా మహేశ్వరిల సమిష్టి కృషిని అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

సమావేశంలో మాట్లాడుతున్న ఆనందరావు

'శంఖారావం' విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-అమలాపురం(అల్లవరం)

గుంటూరు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలోని బొప్పూడిలో ఈనెల 17న జరుగనున్న శంఖారావం సభకు అమలాపురం అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ ,జనసేన పార్టీ, బిజెపి పార్టీల కూటమి కలయికలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తప్పని సరిగా పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి అమలాపురం అసెంబ్లీ ఇన్చార్జి అయితాబత్తుల ఆనందరావు పిలుపునిచ్చారు. అల్లవరం టిడిపి కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు దెందుకూరి సత్యనారాయణ రాజు అధ్యక్షతన టిడిపి, జనసేన పార్టీ, బిజెపి జనరల్ బాడీ సమేశం శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆనందరావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నడింపల్లి సుబ్రహ్మణ్యం రాజు, వేగిరాజు వెంకటరాజు, బండిగుప్తపు సత్తిబాబు, కడలి వెంకటేశ్వరరావు, దాట్ల గోపిరాజు,పోలిశెట్టి బాబులు, కంకిపాటి గోపి , ఉండ్రు భగవాన్ దాస్, యాళ్ళ బిందాస్, సుంకర సాయిరాం, నార్గన శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ఎంపీ బోస్ , పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు

తాళ్లపొలంలో ఆర్‌బికె ప్రారంభం

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని తాళ్లపొలం గ్రామంలో రూ.23 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని రాజ్యసభ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్లు నిర్మించి గ్రామాల అభివద్ధికి వైసిపి ప్రభుత్వం పెద్దపెట్టవేసిందన్నారు. మరింత అభివద్ధి కోసం తిరిగే పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి అంబటి భవాని, సర్పంచ్ కట్టా గోవిందు, ఎంపిటిసి సభ్యుడు పంపన ఏడుకొండలు, వైస్ ప్రెసిడెంట్ వల్లు శివ, మండల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, గ్రామ పెద్దలు వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వైసిపి విజయానికి కృషి చేయాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

వైసిపి విజయానికి గ్రామాల్లో పెద్దలంతా కలిసికట్టుగా కృషి చేయాలని రాజ్యసభ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. కె.గంగవరం మండలంలోని బాలాంతరం, పంపన వారి పాలెం, ఎర్ర పోతవరం, రాళ్లగుంట, అద్దం పల్లి, గ్రామాల్లో ఆయన పర్యటించారు. అదేవిధంగా గ్రామాల్లో అపరిష్కతంగా ఉన్న సమస్యలను తాను పరిష్కరిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట ఎంపిపి పంపన నాగమణి, గ్రామ సర్పంచ్ లు పిల్లి రాంబాబు, చాగంటి సాంబశివరావు, పార్టీ నాయకులు పెట్ట శ్రీనివాసరావు, పంపన సుబ్బారావు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఇళ్ళ సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

ముగిసిన సీనియర్ ఇంటర్ పరీక్షలు

ప్రజాశక్తి-మండపేట

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు శుక్రవారంతో ముగిశాయి. మండపేట పట్టణంలోని 6 పరీక్షా కేంద్రాలు ఏడిదరోడ్డులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదిత్య, ఎంపిఎస్, విద్యావికాస్, విజ్ఞాన్, వైష్ణవి ఒకేషనల్ కళాశాల్లో జనరల్ విద్యార్థులు 1590 మంది, ఒకేషనల్ విద్యార్థులు 250 మంది మొత్తంగాను 1840 మంది విద్యార్థులు కాగా శుక్రవారం జరిగిన పరీక్షలకు ఒకేషనల్ 15 మంది, జనరల్ 41 మంది మొత్తంగాను 56 మంది ఈ పరీక్షలకు గైరాహాజరయ్యారు. రాయవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం కెమిస్ట్రీ, కామర్స్ పరీక్షలకు 06 మంది విద్యార్థులు గైరహాజరయ్యారు. ఈ పరీక్షలకు 121 మంది హాజరు కావలసి ఉండగా 115 మంది హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి వి వి ఎన్ ఆర్ రెడ్డి తెలిపారు. **ముమ్మిడివరం** ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం కెమిస్ట్రీ2, మరియు కామర్స్2 పరీక్షకు 38 మంది గైర్హాజరయ్యారని పరీక్షల కస్టోడియన్ అధికారి డి.విజయ కుమార్ శుక్రవారం తెలిపారు. మండలంలోని మూడు పరీక్షా కేంద్రాలైన డాక్టర్ ఎంజిఆర్ కళాశాల్లో 235 మందికి 218 మంది హాజరు కాగా 17 మంది, తార కళాశాల్లో 184 మందికి 173 మంది హాజరు కాగా 11 మంది, గురుకుల పాఠశాల్లో 231మందికి గాను 221 మంది హాజరు కాగా 10 మంది గైర్హాజరయ్యారు. వెరసి 38 మంది గైర్హాజరయ్యారని ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని తెలిపారు.

మండపేటలో పరీక్ష రాసిన అనంతరం బయటకు వస్తున్న విద్యార్థులు

పేదల సొంతింటి కల సాకారం

ప్రజాశక్తి-మండపేట

అర్హులైన పేదల సొంతింటి కల వైసిపి ప్రభుత్వంతోనే సాకారమని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అన్నారు. శుక్రవారం నవరత్నాలు పేదలందరికి ఇళ్ల పథకంలో భాగంగా వేములపల్లిలో ఇచ్చిన ఇళ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ను లబ్ధిదారులకు ఆమె వార్డు ఇన్‌ఛార్జిలు కొప్పిరెడ్డి పద్మావతి, కనికెళ్ల పల్లవి, కో ఆప్షన్ సభ్యులు శాంత కుమారిలతో కలిసి 40 లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ జగనన్న ఆశయానికి అనుగుణంగానే లబ్ధిపొందిన అక్కచెల్లెమ్మలు ముఖ్యమంత్రి పాలన పట్ల సంతోషంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కోళ్ల అయ్యప్ప, సన్మాల్ ధనరాజు, సాధన శివ భగవాన్, సచివాలయ ఉద్యోగులు చరణ్, విఆర్‌ఒ పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పట్టా డాక్యుమెంట్ ను అందిస్తున్న రాణి తదితరులు

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మండపేట

దేశవ్యాప్తంగా నిర్వహించిన 2023-2024 విద్యా సంవత్సరం రెండవ దశ ఐఎన్‌టిసిఒ ఒలింపియాడ్ పోటీ పరీక్షల్లో మండలంలోని తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి 114 మంది విద్యార్థులు బంగారు పతకాలను సాధించారని స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ తెలియజేశారు. శుక్రవారం స్కూల్లో ఏర్పాటు చేసిన సభలో స్కూల్లో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ మొత్తం రెండవదశలో 385 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా అందులో 6వ తరగతి సి బ్యాచ్ విద్యార్థిని రిషితా మహాలక్ష్మి గ్రాండ్ ప్రైజ్ కింద లాప్ టాప్ సాధించిందన్నారు. స్మార్ట్ వాచెస్, జామెట్రీ బాక్సెస్, స్కూల్ బ్యాగ్స్, 40 కన్సోలేషన్ బహుమతులు కైవసం చేసుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రీజనల్ ఇంఛార్జి నరేష్, ప్రైమరీ ఇంఛార్జి ఉమ,డీన్ అరుణ్ కుమార్, సీ ఇంఛార్జి సతీష్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రజాశక్తి-మండపేట

సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా మండలంలోని ఏడిద గ్రామంలో భావన రుషి గుడి వద్ద నుండి నిర్వహించిన గడప..గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో సర్పంచ్ బురిగ ఆశీర్వాదం, పార్టీ అధ్యక్షులు పలివెల సుధాకర్, జెడ్‌పిటిసి సభ్యురాలు కుడిపూడి భవాని, వైస్ ఎంపిపి వసుమర్తి నాగబాబు, ఎంపిటిసి సభ్యుడు పట్నాల నాగబాబులతో కలిసి గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ వచ్చాక ఎటువంటి అవినీతికి తావులేకుండా వాలంటీర్లు తలుపుతట్టి ప్రభుత్వ పథకాలను అందజేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉడత ప్రభాకర్ రావు, వార్డు మెంబర్లు వాసిరెడ్డి అర్జున్, కొండేటి కాశీకష్ణ, బండరు కష్ణ, పార్టీ నాయకులు బురిగ జానీ, విసుప్పు రెడ్డి, శివ వీవర్స్ నాయకులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

500 కేజీల కోకో గింజల చోరీ

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలం కలవలపల్లికి చెందిన కొండేపాటి ఫణిప్రసాద్‌కు చెందిన 500 కేజీల కోకో గింజలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. ఈ నెల 9న చోరీకి గురాయ్యయని, వీటి విలువ రూ.3 లక్షలు ఉంటుందని రైతు తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ పి.నాగరాజు కేసు దర్యాప్తుచేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రాజానగరం

రాజానగరం జాతీయ రహదారిపై గూడ్స్ లారీ ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గొల్లప్రోలుకు చెందిన డి.రాంబాబు(43) బైకుపై జాతీయ రహదారిపై వెళు న్నాడు. వైఎస్‌ఆర్ జంక్షన్ వద్ద రోడ్డు దాటుతుండగా జగ్గంపేట నుంచి రాజమహేంద్రవరం వైపు వెళ్తున్న ప్రైవేటు గూడ్స్ లారీ వేగంగా ఢీ కొంది. ఈ ప్రమాదంలో రాంబాబు అక్కడికక్కడే మతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రరం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పురుగు మందు తాగిన వ్యక్తి మరణం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

భార్య కాపురానికి రావట్లేదని మనస్తాపం చెంది పురుగుల మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చోటు చేసుకుంది పోలీసులు వివరాలు ప్రకారం మండలంలోని ర్యాలి గ్రామానికి చెందిన మేడిది రమేష్ (36) ఇటీవల కాలంలో మద్యానికి బానిసై రోజు భార్యతో గొడవలు పడేవాడు. భార్య పుట్టింటికి వెళ్లి తిరిగి రాకపోవడంతో మనస్తాపానికి గురై ఈ నెల 11న తన పశువుల మకాం వద్ద పురుగుల మందు తాగాడు. వెంటనే తనని రావులపాలెం ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా పరిస్థితి విషమించడంతో, చికిత్స పొందుతూ శుక్రవారం మతి చెందాడు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఎస్ శ్రీనివాస్ తెలిపారు

అత్యాచారం కేసులో నిందితునికి 11 ఏళ్ల జైలు

ప్రజాశక్తి-కాట్రేనికోన

అత్యాచారం చేసిన కేసులో బంటుమిల్లి గ్రామానికి చెందిన నిందితుడు గుత్తుల వెంకట కిరణ్‌కు రాజమహేంద్రవరం ఎనిమిదవ జిల్లా అడిషనల్ జడ్జి వై.బెన్నయ్య నాయుడు 11 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.5 వేల జరిమానా విధించినట్లు శుక్రవారం కాట్రేనికోన పోలీసు స్టేషన్ ఎస్‌ఐ ఎస్.నాగేశ్వరరావు తెలిపారు. ఈ కేసును అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మారిశెట్టి వెంకటేశ్వరరావు ప్రాసిక్యూషన్ తరపున వాదన వినిపించారు .2020 మే నెలలో జరిగిన ఈ సంఘటనపై అప్పటి ఎస్‌ఐ సంపత్ కుమార్ కేసు నమోదు చేయగా ముమ్మిడివరం సిఐ రాజశేఖర్ రావు పర్యవేక్షించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్‌పి ఎస్. శ్రీధర్ ఈ సందర్భంగా ఒక ప్రకటనలో మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, చట్ట పరమైన చర్యలు కఠినంగా ఉంటాయి అని హెచ్చరించారు. ఈ కేసు దర్యాప్తులో కషి చేసిన అప్పటి పోలీసు అధికారులను ఎస్‌పి అభినందించారు.

సారా విక్రేత అరెస్ట్

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని వల్లూరు గ్రామ శివారులో నాటు విక్రయిస్తున్న వ్యక్తిని అంగర పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం అంగర ఎస్‌ఐ అందే పరదేశి తెలిపిన వివరాలు ఇవి.. గురువారం రాత్రి తమకు అందిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడి చేయగా వల్లూరు గ్రామానికి చెందిన వాసంశెట్టి వెంకన్న నుంచి రూ.900 విలువ చేసే మూడు లీటర్ల సారా స్వాధీన పరుచుకుని అతని పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

కోనపాపేట హేచరీలో ఒక యువకుడు అర్ధరాత్రి ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం తొండంగి మండలం ఎవి.నగరానికి చెందిన పోలవరపు రాజు (29) బ్లూపార్క్ హేచరీలో కొంతకాలంగా సూపర్వైజర్‌గా పని చేస్తున్నాడు. తాను ఉంటున్న రూమ్ లోనే ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్య చేసుకునే ముందు ప్రియురాలికి వీడియో కాల్ చేసి క్షణికావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోందని బంధువులు తెలిపారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

తెలంగాణ పిడిఎస్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట పాత సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద అక్రమంగా వ్యాన్‌లో తరలిస్తున్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన పిడిఎస్ బియ్యాన్ని శుక్రవారం విజిలెన్స్ అధికారులు సీజ్ చేశారు. ఎంఎస్‌ఓ కీర్తి సమాచారం ప్రకారం సోమర్లకోట పట్టణ సమీపంలో అశోక్ లేలాండ్ వ్యాన్‌లో 4,357 కేజీల పిడిఎస్ బియ్యంను స్వాధీనం చేసుకున్నారు. బియ్యంను తెలంగాణ రాష్ట్రంలోని కొత్తగూడెం మండలంలోని మేదరబస్తీకి చెందిన వాహన యజమాని ఎ.పవన్, కొత్తగూడెం హేమచంద్రపురంనకు చెందిన డ్రైవర్లు చందు, పి.సాయి భరత్ రవాణా చేస్తున్నారు. రూ.9,98,243 విలువైన బియ్యాన్ని సీజ్ చేసి 6-ఎ కింద కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ అధికారులు నాగ వెంకట రాజు, లక్ష్మీనారాయణ, సిఎస్‌డిటి కీర్తి, విజయకుమారి, జీవానందం, విఆర్‌ఒ ఏడిద భరత్ పాల్గొన్నారు.

ఎఎంసి చైర్మన్‌గా సింహాచలం బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ద్వారపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన ఛైర్మన్‌గా నక్కా సింహాచలం శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మార్కెట్ కమిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

పూడికతీతకు సన్నద్ధం కావాలి

- జిల్లా జెసి ఎస్.నుపూర్ అజయ్
- జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం

ప్రజాశక్తి-అమలాపురం

కోనసీమ జిల్లా డెల్టా వ్యాప్తంగా పంట కాలువలు మూసివేసిన సమయంలో కాలువలు పూడికతీత పనులు ప్రారంభించే విధంగా ముందుగా ప్రతిపాదనలు మంజూరు చేయించుకుని పూడికతీతకు సన్నద్ధం కావాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి కమిటీ తీర్మానించిందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశపు హాల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం కమిటీ సభ్యులతో నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుతగా గత సమావేశంలో తీర్మానిం చిన అంశాలపై వివిధ శాఖల వారీగా తీసుకున్న చర్యలను జిల్లా వ్యవసా య అధికారి కమిటీ కన్వీనర్ ఎ.బోసు బాబు సభ్యులకు వివరిం చారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కమిటీ సభ్యులతో ఎంతో ఫలవంతమైన సుదీర్ఘంగా చర్చ జరిగిందని కమిటీ సభ్యులు పలు సమస్యలను కమిటీ దష్టి తెచ్చారని వాటి పరిష్కారం కొరకు ఆయా శాఖలు ప్రత్యేకమైన దష్టిని కేంద్రీకరించి రైతు సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని సూచించారు. రబీ సీజన్ ఆరంభంలో సాగునీరుకు గడ్డు పరిస్థితి ఎదురయ్యే అవకా శాలు ఉన్నాయని భావించినప్పటికీ గోదావరి పరివాహక ప్రాంతంలో పోలవరం బ్యారేజ్ వద్ద నీటి నిల్వలు సమద్ధిగా ఉన్న వాతావరణ ఏర్పడి సకాలంలో సాగునీరు సరఫరా కాబడి రబి సీజన్ పూర్తిగా గట్టెక్కిందని, అంతేకాకుండా రబీ సాగుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా మారడంతో ఈ సీజన్లో దిగుబడులు కూడా ఆశాజనకంగా ఉన్నాయని వైసిపి రైతు కమిటీ కార్యదర్శి కొవ్వూరి త్రినాథ్ రెడ్డి సభ దష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా రబీ సీజన్ను గట్టెక్కించేందుకు జలవరులశాఖ వ్యవసా య శాఖలు పూర్తి సమన్వయం వహించాయని వ్యవసాయ శాఖ విత్తనాలు ఎరువులు సకాలంలో సమకూర్చిం దని అదేవిధంగా పంట కాలువలు మూసివేసే సమయంలో పూడిక తీత పనులు ప్రారంభించా లని డెల్టా ఆధునీకరణ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా సభలో తీర్మానించగా ఆయా అంశాలను జిల్లా జాయింట్ కలెక్టర్ కమిటీ సమావేశంలో సభ్యుల ఆమోదంతో బలపరిచారు. అదేవిధంగా రబీ పంట చివరి దశలో ఉన్న సమయం లో పిల్లి పెసర, జనుము జీలుగు, వంటి పంటలు వేసుకునే విధంగా ఆర్బికేలు ద్వారా విత్తనాలు సరఫరా చేయాలని తద్వారా ఖరీఫ్ సీజన్ కు ఆ యొక్క పొలాల్లో ఆయా పంట లు సేంద్రియ ఎరువుగా ఉపయో గపడి రసాయన ఎరువులు వినియోగం పూర్తిగా తగ్గుతుందన్నా రు. లేదా అపరాల సాగుకు ప్రోత్సహించి మంచి దిగుబడులు పొందాల న్నా రు. రబీ సీజన్ ముగిసిన పిమ్మట ఆయా సాగు క్షేత్రాల్లో ఉన్నటువం టి వరిగడ్డిని స్టాబ్యానర్ పద్ధతిలో సేకరించి పశువుల కొరకు వినియోగించుకోవాలన్నారు ఎట్టి పరిస్థితులలోనూ పంట పొలాలలో వరిగడ్డికి నిప్పు అంటించరాదని నిప్పు అంటించిన పక్షంలో సాగు క్షేత్రాలలో సూక్ష్మ పోషకాలు పూర్తిగా నశించిపోయే ప్రమాదం ఉందని త్రినాథ్ రెడ్డి సూచించగా వీటిపై కూడా కమిటీ తీర్మానం చేసిందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. రబీ సాగును దిగ్విజయంగా పూర్తి చేయడంలో వ్యవసాయ జల వనరుల శాఖలు సమన్వయంతో రైతు సంక్షేమానికి పాటు పడ్డాయని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అభినందించారు. ధాన్యం సేకరణకు సంబంధించి ఆయా ప్రాంతంలోని మిల్లులే ఆ ప్రాంతంలో పండిన ధాన్యాన్ని సేకరించే విధంగా చర్యలు చేపట్టాలని లేని పక్షంలో రవాణా భారం పెరుగుతుందని కమిటీ సూచించగా అందుకు జెసి సమ్మతించారు. రైతులు పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఆర్‌బికెల వారీగా ఏర్పాటు చేసి పూర్తిస్థా యిలో కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అగ్రి మిషన్ సభ్యులు జిన్నూరి రామారావు, కమిటీ సభ్యులు రమేష్, వై.వెంకటేష్, వ్యవసాయ శాఖ ఎడిలు డ్రెయినేజీ డిఇ ఎంవి. కిషోర్, జలవనుల శాఖ డిఇ శ్రీనివాసరావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు ఎస్.మధుసూదన్, పశుసంవర్ధక శాఖ అధికారి వెంకట్రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెసి ఇతర ఉన్నతాధికారులు

రబీ ధాన్యం కొనుగోలుపై సమావేశం

రబీ సీజన్ సంబంధించి ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా స్థాయి ధాన్యం కొనుగోలు కమిటీ సమావేశం శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. నుపూర్ అజయ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత రబీ సీజన్ సంబంధించి ధాన్యం కొనుగోలుకు సన్నద్ధం కావాలని కొనుగోలు కమిటీ సభ్యులకు సూచించారు. మాట్లాడుతూ ప్రస్తుత రబీ సీజన్లో రామచంద్రపురం ప్రాంతంలో వరి కోతలు ఆరంభమ య్యే సూచనలు ఉన్నాయన్నారు. ముందుగా రామచంద్రపురం ఆర్‌బికెల పరిధిలో ధాన్యం కొనుగోలు సంబంధించిన ప్రక్రియను ప్రారంభించాల్సివుంటుందన్నారు.

ముందుగా ఆ యొక్క ప్రాంతంలో గోనెసంచులు జిపిఎస్‌తో సహ వాహనాలు, అందుబాటు, కొనుగోలు సిబ్బందికి శిక్షణలు వంటి తేమ శాతం కొలిచే పరికరాలను వేయింగ్ మిషన్ లను రైతు భరోసా కేంద్రాల వారీగా సిద్ధం చేసుకోవాలని ఆమె సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత రబీ సీజన్లో 7 లక్షల, 58 వేల, 908 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉన్నదని ఆ మేరకు ఆర్‌బికెల వారీగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయా లని ఆమె ఆదేశించారు. అవసరా ల మేరకు గోనె సంచులు సమకూ ర్చుకోవాలని గతంలో మాదిరిగా జిపిఎస్ సిస్టంతో ఉన్న వాహనాల ను ఏర్పాటు చేసుకోవాలని ధాన్యం తేమ శాతాన్ని పరీక్షించే పరికరాల ను సిద్ధం చేయాలని సూచించారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేపట్టే సిబ్బందికి ముందుగా శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాలన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు పటిష్టంచేయాలని ఆమె కమిటీ సభ్యులు సూచించారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల మేనేజర్ డి.ఎల్లా రావు, జిల్లా పౌరసరఫరాల అధికారి ఎ.పాపారావు, జిల్లా రవాణా అధి కారి డి.ఎ.ప్రతాప్ రావు, సహాయ లేబర్ కమిషనర్ టి.నాగలక్ష్మి, తూని కలు కొలతలు శాఖ కంట్రోలర్ కె.రాజేష్, జిల్లా వ్యవసాయ అధికారి ఎ.బోసు బాబు జిల్లా సహకార అధికారి రాధాకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ జగ్గిరెడ్డి

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రం ఆత్రేయపురం గ్రామంలో గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలు వివరిస్తూ పథకాలు అందుతున్న తీరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రావి చెట్టు సెంటర్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మాజీ ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు సిఎం జగన్ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడని అనడం ఎంతవరకు సబబని అన్నారు. వైఎస్.జగన్‌తో పోటీకి తట్టుకోలేక జనసేన పార్టీ, బిజెపిలతో పొత్తు పెట్టుకున్నారని అన్నారు. మా పార్టీ వార్డు సభ్యులు ఆత్రేయపురం అభివద్ధికి కట్టుబడి ఉన్నారని అన్నారు.

బెల్లంపూడిలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ మహాలక్ష్మి

బెల్లంపూడి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం

ప్రజాశక్తి-మామిడికుదురు

పి.గన్నవరం మండలం బెల్లంపూడి గ్రామ పరిధిలో ఎస్‌సి పేట ఏరియాల్లో జిజిఎంపి రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మూడు సిసి రహదారుల నిర్మాణానికి సర్పంచ్ బండి మహాలక్ష్మి, బండి రమేష్, ఉప సర్పంచ్ వెంకటేశ్వర రావు శంకుస్థాపన శుక్రవారం చేశారు. గ్రామంలో మూడు రోడ్లకు నిర్మాణానికి, కొత్తగా వంతెన రైలింగ్, కల్వర్టు నిర్మాణం,కొత్తగా ఎలక్ట్రికల్ పోల్స్ ఏర్పాటు కోసం బెల్లం పూడి గ్రామానికి జిజిఎంపి నిధులను రాష్ట్ర ప్రభుత్వం రూ.14లక్షలు మంజూరు చేసింది. వీటిలో రూ.5,50,000తో గ్రామంలో మూడు సిసి రోడ్లు ను నిర్మాణం చేశారు. త్వరలోనే మిగిలిన పనులను కూడా పూర్తి చేయనున్నట్లు సర్పంచ్ తెలిపారు. తాడాల వారిపాలెం, ఎస్‌సి పేటలోని నిర్మించిన సిసి రోడ్లతో తమ సమస్యలు పరిష్కారం అయ్యాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇంజి నీరింగ్ అసిస్టెంట్ డి.పద్మ, కందాల గిరి, వార్డ్ మెంబర్స్ వి.రాంబాబు, ఎస్.పల్లవి, గ్రామ శాఖ అధ్యక్షులు బి.రాంబాబు, చీకరమిల్లి నాగరాజు, పితాని స్వామి గోవింద రావు , అడబాల సుబ్రహ్మణ్యం, తాడాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మిలేరులో ఇళ్ల స్థలాల పంపిణీ

ప్రజాశక్తి-ఆలమూరు

మండలంలోని గుమ్మిలేరులో సచివాలయంలో రెవెన్యూ సిబ్బంది ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసిన 132 మంది లబ్ధిదారులకు శుక్రవారం ఇళ్ల స్థలాలను పట్టాలతో సహా అందజేశారు. ఆ గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు లేని అర్హులైన వారికే ఇంటి స్థలాలు పంపిణీ చేశామన్నారు. ఆ ఇంటి స్థలంపై పూర్తిగా రిజిస్ట్రేషన్ హక్కు కల్పించారన్నాయ. అలాగే మండలంలో ఎంతోమంది లబ్ధిదారులకు మా గ్రామంలో ఇళ్ల స్థలాలు అందించడం సంతోషంగా ఉందని అన్నారు. వైసిపి ప్రభుత్వం ఉచితంగా ఇంటి స్థలం ఇచ్చి, హౌసింగ్‌స్కీమ్‌లు మంజూరు చేసిందన్నారు. లబ్ధిదారులందరూ పూర్తిగా ఇళ్లను నిర్మించుకొని సొంతింటి కలను సాకారం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మోక్షంజలి, విఆర్‌ఒ అమ్మాజీ, గ్రేడ్ 5 సెక్రటరీ పద్మావతి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

పౌష్టికాహారంతో గర్భిణులకు మేలు

ప్రజాశక్తి-మండపేట

గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంతోనే మేలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సింహాచలం అన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని సంఘం కాలనీలో అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికార పక్షోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆమె గర్భిణులు ఇంటింటికీ వెళ్లి బాలింతలు, గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం వార్డు మహిళలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టి ఎస్ ఎన్ శ్రీలక్ష్మి, ఆయా డి పార్వతి మహిళలు పాల్గొన్నార.

చర్చిలపై దాడులపై డిఎస్‌పికి ఫిర్యాదు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ఇటీవల జిల్లాలో చర్చిలపై జరుగుతున్న దాడులకు సంబంధించి అమలాపురం యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శుక్రవారం డిఎస్‌పికు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మండల పాస్టర్స్ అధ్యక్షుడు మొసలి స్పర్జన్ రాజు మాట్లాడుతూ ఈ దాడుల నిమిత్తం పోలీసు శాఖ స్పందిస్తున్న తీరుపై వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. బోడసకుర్రు- పేరూరు గ్రామాల పరిధిలోని మన్నా జూబ్లీ చర్చ్ ప్రాంగణంలో సంఘ కార్యక్రమాల వివరాల కొరకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు గత బుధవారం రాత్రి సమయంలో ధ్వంసం చేశారని, ఈ మేరకు స్థానిక పాస్టర్, విశ్వాసులు కలిసి మరుసటి రోజు అల్లవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని అన్నారు. ఆ ఫిర్యాదును పరిగణనలోనికి తీసుకుని మరల ఇటువంటి దాడులు పునరావతం కాకుండా, ఈ దాడులకు కారణమైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు. డిఎస్‌పి స్పందించి తప్పనిసరిగా నిందితులను గుర్తిస్తామని, సిసి కెమెరాలు పరిశీలిస్తున్నామని తెలియజేశారు. ప్రతి చర్చి దగ్గర సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని డిఎస్‌పి సూచించారు. కార్యక్రమంలో సెక్రెటరీ ఆనందరావు, పాస్టర్లు డేవిడ్ రాజు, ఆనంద్ కుమార్, పాల్ డేవిడ్, సొలొమోను రాజు, నాని బాబు జిల్లా సెక్రెటరీ యెహొషువ తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-కొత్తపేట

ఏర్పాట్లు పరిశీలిస్తున్న అధికారులు

మండలంలో టెన్త్ పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంఇఓ ఎం.హరి ప్రసాద్ తెలిపారు. మండలంలో 940 మంది రెగ్యులర్ విద్యార్థులు, 111 మంది ప్రయివేటు విద్యార్థులు మొత్తం 1051 మంది పరీక్షలకు హాజరవుతారన్నారు. కొత్తపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 230 మంది, ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో 240, జెడ్‌పి బాలికోన్నత పాఠశాల్లో 229, జెడ్‌పిఉన్నత పాఠశాల చప్పిడివారిపాలెంలో 157, జెడ్‌పి ఉన్నత పాఠశాల వాన పల్లిలో 155 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని వివరించారు. మార్చి 18 నుంచి మార్చి 27 వరకు ఉదయం 9.30 నుంచి 12.45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. విద్యార్థులు 8.30 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవా లని, దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు హాల్ టికెట్ చూపి ంచి ఉచిత బస్సు సౌకర్యము వినియోగించుకోవచ్చు అన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ శ్రీను నాయక్

క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

ప్రజాశక్తి-ఆలమూరు

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎస్‌ఐ ఎల్.శ్రీనునాయక్ అన్నారు. మండలంలోని కొత్తూరు సెంటర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు శుక్రవారం అవగాహనా సదస్సు ఆయన నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ఇంట్లో తల్లిదండ్రులు, పాఠశాలల్లో ఉపాధ్యాయులు చెప్పే ప్రతి విషయాలను గమనించి ముందుకు సాగాలన్నారు. ఉన్నత విద్యలో రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ముఖ్యంగా చట్టాలపై అవగాహన కల్పించారు. అలాగే వాహనాలపై పాఠశాల చుట్టూ తిరుగుతూ బాలికల పట్ల ర్యాగింగ్‌కి పాల్పడినవారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ ఛైర్మన్ గంటా శ్రీనివాస్ (ల్యాబ్ శీను), పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S.No.10/2022
Between:
Challa Suresh Kumar ...Plaintiff
And
Gangula Trimurthulu and Others ...Defendants
D4.Md.Khaja Mohiddin, C/o.P.Venugopala Rao, Hindu, aged 40 Yrs, Employment/Business, D.No.3-333/A, Sasikala Nagar, Morampudi, Rajahmundry Rural Mandal.
D6.M.Srinivasa Rao, C/o.Pothala venu Gopala Rao, Hindu, aged 45 Years, Business, D.No.3-333/A, Sasikala Nagar, Morampudi, Rajahmundry Rural Mandal.
D8.P.Naresh Babu, C/o.Pothala Venu Gopala Rao, Hindu, Aged 35 Yrs, D.No.3-333/A, Sasikala Nagar, Mormpudi, Rajahmundry Rural Mandal.
D9.K.Phani Kumar, C/o.Pothala Venu Gopala Rao, Hindu, Aged 46 Yrs, D.No.3-333/A, Sasikala Nagar, Morampudi, Rajahmundry Rural Mandal.
...4,6,8,9, Defendants
పై నంబరు దావాలో 4,6,8,9 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున ది.**19-3-2024** సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గానిపై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **జి.ఎస్.ఎస్.మురళీమోహన్**
తేది.10.3.2024 **జి.వి.రామలక్ష్మి**
అడ్వకేట్స్, రాజమండ్రి.

ఒరిజినల్ సర్టిఫికెట్లు పోయినవి
సునీల్ పొడ్వాల్ అనే నేను అల్లవరం మండలం ఓడలరేవు గ్రామంలో ఉన్న బివిసి కళాశాలలో బీ.టెక్ చదివియున్నాను. అమలాపురం నుండి ప్రయాణం చేయుచూ ది. 20-2-2024 తేదీన అమలాపురం పట్టణంలో జిరాక్స్ కాపీల కోసం ఆగినప్పుడు అమలాపురంలో నా ఒరిజినల్ బి.టెక్ సర్టిఫికెట్లు పడిపోయినవి. నా ఒరిజినల్ డిగ్రీ కన్సాలిడేటెడ్ మార్క్స్ మెమో, ప్రొవిజనల్ సర్టిఫికెట్లు, మెమొరాండమ్ ఆఫ్ మార్క్స్ కలిగి ఉన్న ఫైల్‌ను నేను అమలాపురంలో పోగొట్టుకుని ఉన్నాను. వాటిపై నా పేరు సునీల్ పొడ్వాల్ S/o. రుద్రలాల్ పొడ్వాల్ అని ఉంటుంది. హాల్ టికెట్ నంబరు **11221A03A8** ఇవి ఎవరికైనా దొరికిన యెడల దయచేసి నాకు గాని, ఓడలరేవు కాలేజీ యాజమాన్యానికి గాని అందజేయవలసినదిగా కోరుచున్నాను.
చిరునామా: **సునీల్ పొడ్వాల్**
తండ్రి: రుద్రలాల్ పొడ్వాల్
టాన్సెన్ 09 పాల్పా, నేపాల్
సెల్: 9235547331

మహారాజశ్రీ కొత్తగూడెం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
H.M.O.P.No. 32/2023
బిట్వీన్ :
మాణిక్యం శివశంకర్ అలియాస్ శివశంకర్ వరప్రసాద్ ....వాది
మరియు :
మాణిక్యం రామేశ్వరి ....ప్రతివాది
టు
ప్రతివాది:
మాణిక్యం రామేశ్వరి, భర్త: మాణిక్యం శివశంకర్ అలియాస్ శివశంకర్ వరప్రసాద్, వయస్సు: 24సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి. నెం. 32-2-6, రేపల్లెవాడ, కాకినాడ రూరల్, తూర్పు గోదావరి జిల్లా.
పైన తెలిపిన వాది మీ నుంచి విడాకులు పొందు నిమిత్తం పైన తెలిపిన న్యాయస్థానం యందు మీపై డైవర్స్ పిటిషన్ దాఖలు చేసియున్నారు. అట్టి పిటిషన్‌లో మీకు పలుమార్లు కోర్టు హాజరు కావాల్సిందిగా నోటీసులు పంపినను మీరు తీసుకొనకుండా కాలయాపన చేస్తున్నందున మీ హాజరు కొరకు **ది.01.04.2024 తేదీ**కి గౌరవ కోర్టు వారు వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు మీరు స్వయంగాగాని మీ న్యాయవాది గారి ద్వారా గాని జవాబు చెప్పుటకు పైన తెలిపిన న్యాయస్థానం యందు **ఉ॥10.30ని॥ల**కు హాజరు కాగలరు లేని యెడల మీకు పరోక్షంగా తీర్పు ఇవ్వబడునని తెలియజేయడమైనది.
వాయిదా: 01-04-2024
//కోర్టు వారి అనుమతితో//
జనపరెడ్డి గోపీకృష్ణ
న్యాయవాది
కొత్తగూడెం
కొత్తగూడెం
12-03-2024
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
సెల్ నెం: 9440144978

నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం
ఆర్.ఓ.సి. నెం.301/2024-ఎ1 ది.12-03-2024
టెండరు కమ్ వేలం నోటీసు
రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో గల ఈ దిగువ తెలిపిన మార్కెట్లకు 2024-25 సంవత్సరమునకు స్వాధీనము చేసిన నాటి నుండి 31-03-2025 వరకు ఆశీలు వసూలు చేసుకొనే గుత్తహక్కు నిమిత్తం ది. 20-03-2024వ తేది మధ్యాహ్నం గం॥ 1.00 సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. సదరు టెండరు నగరపాలక సంస్థచే ప్రకటించబడిన గజిట్ నోటిఫికేషన్ నెం. 08/2023 లోని రేట్లు మరియు షరతులకు లోబడి దాఖలు చేయవలసియున్నది. టెండర్లు తెరువకుండానే టెండరుదారుల సమక్షమున అదేరోజు సాయంత్రం గం॥ 4.00 లకు కమిషనరు వారు కాని, వారిచే అనుమతి పొందిన అధికారి కాని వేలము నిర్వహించబడును. తదుపరి హాజరైన టెండరుదారుల సమక్షమున టెండర్లు తెరువబడును. గుత్తదారుడు వేయు టెండర్లు / పాట మొత్తమునకు ఛార్జీలు అదనము మరియు వాటి మొత్తముపై 18% జి.ఎస్.టి. అదనము.

వ. నెం.	మార్కెట్టు పేరు	ధరావత్తు రూ.	బ్యాంకు గ్యారంటీ రెండు సంవత్సరములకు (రూ.)
1	జాంపేట మార్కెట్టు	4,00,000	2,00,000
2	జలపుష్ప భవనము (హోల్‌సేల్ చేపల మార్కెట్టు)	50,000	25,000
3	క్వారీ మార్కెట్టు	50,000	25,000
4	ఎం.ఎ. మార్కెట్టు	1,00,000	50,000

ఆసక్తి గలవారు ది. 19-03-2024వ తేది సాయంత్రం గం॥ 4.00 ల లోపు నగరపాలక సంస్థ ట్రజరీలో రూ. 200/-లు చెల్లించిన రశీదు, ధరావత్తు సొమ్ము (కమిషనరు, నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం వారి పేరున) డిమాండ్ డ్రాఫ్ట్ మరియు నిర్దేశించిన సొమ్ముకు బ్యాంకు గ్యారంటీ సమర్పించి టెండరు షెడ్యూల్ పొందవచ్చును. ఏ కారణము తెలుపకయే టెండర్లు గాని, వేలము గాని వాయిదా వేయుటకు లేదా రద్దుపరచుటకు నగరపాలక సంస్థ కమిషనరు వారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరముల కొరకు కార్యాలయము పనిచేయు వేళలలో రెవెన్యూ ఆఫీసరు-1 గారిని సంప్రదించవచ్చును.
షరతులు:
1) వేలము నందు పాల్గొనదలచిన వారు తమ ఫొటో మరియు సంతకముతో కూడిన గుర్తింపు కార్డు అందచేసి వేలం నందు పాల్గొనవలెను. ఇతరులకు ఆథరైజేషన్ ఇచ్చుట అనివార్యమైనప్పుడు అట్టి ఆథరైజేషను నోటరీ అఫిడవిట్ ద్వారా (ఫొటో, పూర్తి చిరునామాతో సహా) సమర్పించవలెను. లేనిచో పాటదారులు మాత్రమే వేలములో పాల్గొనవలెను. ఇతరులు ఎవ్వరికీ అనుమతి లేదు.
2) టెండరు దాఖలు చేసిన వారు మాత్రమే వేలమునకు అనుమతించబడును.
3) వేలం ఖాయపరచిన తదుపరి గుత్తదారుడు 3 పోస్టుడేట్స్ చెక్కులు సమర్పించవలెను.
4) వేలం ఖాయపరిచిన 7 రోజులలో గుత్తదారుడు తమ స్వంత ఖర్చులతో లీజు కాలమునకు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ నందు రిజిస్ట్రేషన్ చేసుకొనవలెను. లేనిచో గుత్తేదారుని దరావత్తు జమచేసుకొని లీజు రద్దు చేయబడును.
5) పై షరతులకు లోబడి బ్యాంకు గ్యారంటీ, లీజుకాలము రిజిస్ట్రేషన్ మరియు 6 నెలల అడ్వాన్సు సమర్పించిన తరువాత మాత్రమే ఆశీలు వసూలు చేసుకొనుటకు అనుమతించబడును.
6) పాట మరియు ఛార్జీల మొత్తమునకు జి.ఎస్.టి. 18% అదనము (కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనల ప్రకారము)
7) గతములో పాడుకొని కోర్టు కేసులు ఉన్నవారు మరియు నగరపాలక సంస్థకు ఏవిధమైన బకాయిలు ఉన్నవారు పాటలో పాల్గొనుటకు అనర్హులు.
సం/- **కమిషనరు**
నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం

గ్రామపంచాయతీ కార్యాలయము, అర్తమూరు
టెండరు నోటీసు
రి.క. నెం.13/2024 తేది.16-03-2024
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలంలోని అర్తమూరు గ్రామపంచాయతీకి 2024-25 సం॥నకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా సామాన్లు సప్లై చేయుటకు గాను టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 28-03-2024 సం॥రం తేదీ గురువారము మధ్యాహ్నం గం॥ 12.00 ల వరకు అర్తమూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతిని మరియొకరిచే గాని టెండర్లు తీసుకొనబడి సదరు సీల్డు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం॥ 3.00లకు అప్పటికి హాజరైన టెండరు దారుల సమక్షములో తెరవబడును. టెండరు ప్రక్రియకు సంబంధించి ఇతర విషయములు కొరకు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును. ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు.
షెడ్యూలు

వ.నెం.	సప్లయి అయిటముల వివరము	టెండరు ధరావత్తు
1	2024-25 సంవత్సరమునకు గాను అర్తమూరు గ్రామ పంచాయితీకి కావలసిన ముగ్గు, బ్లీచింగ్ మొ॥ ప్రజారోగ్య సామాన్లు సప్లయి చేయుట.	200/-
2	2024-25 సంవత్సరమునకు గాను అర్తమూరు గ్రామ పంచాయితీకి కావలసిన చేతిపైపులు మరియు కుళాయి విడిభాగములు సప్లయి చేయుట.	200/-
3	2024-25 సంవత్సరమునకు గాను అర్తమూరు గ్రామపంచాయతీకి కావలసిన వీధి దీపముల విడిభాగములు మరియు క్రొత్త ఎల్.ఇ.డి. లైట్లు సప్లయి చేయుట.	200/-
4	2024-25 సంవత్సరమునకు గాను అర్తమూరు గ్రామపంచాయతీకి కావలసిన స్టేషనరీ సామాన్లు సప్లయి చేయుట.	100/-
5	2024-25 సంవత్సరమునకు గాను అర్తమూరు గ్రామపంచాయతీకి కావలసిన పారిశుద్ధ్య సిబ్బందికి కావలసిన పండుగ బట్టలు, సబ్బులు, నూనె మరియు ఇతర సేఫ్టీ కిట్స్ సప్లయి చేయుట.	100/-

శ్రీమతి గొలుగూరి అన్నపూర్ణ
సర్పంచ్, గ్రామపంచాయితీ
అర్తమూరు
సం/- **యన్.అనిల్‌కుమార్**
పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ
అర్తమూరు, మండపేట మండలం

గ్రామపంచాయతీ కార్యాలయము, పాలతోడు
టెండరు నోటీసు
రి.క. నెం.8/2023 తేది.16-03-2024
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలంలోని పాలతోడు గ్రామపంచాయతీనకు 2024-2025 సం॥రంనకు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా సామాన్లు సప్లై చేయుటకు మరియు 2024-25 నుండి రెండు సంవత్సరములకు ఆఫీస్ బాయ్ సేవలు (1), స్వీపరు సేవలు (3), వాటర్ ట్యాంకు ఆపరేటర్ సేవలు (1) వినియోగించుకొనుటకు గాను టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 27-03-2024 సం॥రం తేదీ బుధవారం ఉదయం గం॥ 12.00ల వరకు పాలతోడు గ్రామపంచాయతీ వద్ద గ్రామ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతిని మరియొకరిచే గాని టెండర్లు తీసుకొనబడి సదరు సీల్డు టెండర్లు అదేరోజు అనగా ది. 27-03-2024 మధ్యాహ్నం 02.00లకు అప్పటికి హాజరు అయిన టెండరుదారుల సమక్షమున తెరవబడును. టెండరు ప్రక్రియకు సంబంధించి ఇతర విషయములు కొరకు గ్రామపంచాయతీ పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును. ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు.
షెడ్యూలు

వ.నెం.	అయిటముల వివరము	ధరావత్తు
1	2024-25 సంవత్సరమునకు గాను గ్రామ పంచాయితీకి కావలసిన ముగ్గు, బ్లీచింగు, ఫినాయిలు హైడ్రోక్లోరైడ్ ద్రావణము మొదలైన ప్రజారోగ్య సామాన్లు సప్లయి చేయుటకు.	200/-
2	2024-25 సంవత్సరమునకు గాను గ్రామ పంచాయితీకి కావలసిన చేతిపంపు సామాన్లు, కుళాయి సామాన్లు, ముళ్ళపారలు, డ్రైను పారలు, బేసిన్లు, చీపుర్లు, కుళాయి ట్యాప్లు మరియు OHSR వద్ద అవసరమగు సామాన్లు సప్లయి చేయుటకు.	200/-
3	2024-25 సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి కావలసిన స్టేషనరీ సామాన్లు సప్లయి చేయుటకు.	100/-
4	2024-25 నుండి రెండు సంవత్సరములకు ఆఫీస్ బాయ్ సేవలు (1), స్వీపరు సేవలు (3), వాటర్ ట్యాంకు ఆపరేటరు సేవలు (1) వినియోగించుకొనుటకు	100/-

సం/- **పిల్లా వెంకటలక్ష్మి**
సర్పంచ్, గ్రామపంచాయితీ
పాలతోడు
సం/- **యన్.వి.రామారెడ్డి**
పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ
పాలతోడు, మండపేట మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా